## 14

# మోయాబు: ఒక్క రాత్రియందే నాశనమైయింది

## (యెషయా 15; 16)

మోయాబు చిన్న రాజ్యం అది యోర్దాను తీర ప్రాంతంలోయున్నది. అది మృత సముద్రమునకు తూర్పువైపుగా ఎంతో సమీపంలోయున్నది. అది ఒక ఎత్తైన పీఠ భూమి, మంచి సారవంతమైనదిగా ఉంటుంది. అక్కడ గోదుమలు యవలు పండించడానికి అన్ని విధాల అనుకూలమైందిగా ఉంటుంది. ఉత్తరంనుండి దక్షిణంవరకు అరవైమైళ్ళ పొడవు తూర్పునుండి పడమర వరకు ఇరవై మైళ్ళువుంటుంది.

అబ్రాహాము బంధువైన లోతు కుమారుల్లో ఒకని పేరున మోయాబు నామకరణం చేయబడింది. లోతు మోయాబీయులకు తండ్రియైయున్నాడు (ఆదికాండము 19:36, 37). ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి వాగ్దాన దేశానికి ప్రయాణం చేస్తున్నప్పుడు మోయాబు రాజైన బాలాకు, వారిని శపించడానికి బిలామును కిరాయికి తీసుకున్నాడు (అయితే వాడేమి చేయలేకపోయాడు; సంఖ్యాకాండము 22). నెబో పర్వతము మీద మోషే చనిపోయాడు, అది మోయాబుకు ఉత్తర దిశగా ఉన్నది. మోయాబీయురాలైన రూతు ఆ తర్వాత దావీదు సంతతిలో కొనసాగింది (రూతు 1:1-4; మత్తయి 1:5).

మోయాబీయులకు వ్యతిరేకంగా రాజైన సౌలు పోరాడినాడు (1 సమూయేలు 14:47). చివరకు దావీదు వారిని అణచివేశాడు (2 సమూయేలు 8:2). ఆ తర్వాత ఈ రాజ్యం ఇశ్రాయేలు, యూదాగా విభజించబడినది, ఆ తర్వాతనుండి మోయాబు ఒక్కొక్కసారి వారికి సామంత రాజ్యంగాను, కొన్నిసార్లు అణగి మణగియున్నదిగా నిలిచిపోయింది; కొన్ని సార్లు మోయాబు తిరుగుబాటు కూడ చేసింది. మోయాబీయుల శిలాఫలకం[1] ఒకటి మేషా అనే రాజు యొక్క నివేదికను తెలియజేస్తుంది, ఒమ్రీ మరియు ఆహాబులు మోయాబును నలబై సంవత్సరాలు పరిపాలించారు అని అంటున్నది. ఇశ్రాయేలు రాజుకు రాజైన మేషా కప్పం చెల్లించాడు (2 రాజులు 3:4). అతడెప్పుడైతే కప్పం చెల్లించడం ఆపివేశాడో వెంటనే ఇశ్రాయేలు, యూదారాజులు అతని మీదికి దండెత్తారు (2 రాజులు 3:4-27). ఆ ప్రజల యొక్క విగ్రహారాధన తిరుగుబాటు స్వభావమును బట్టి మోయాబు మీద ప్రవక్త తీర్పును ప్రకటించాడు (యెషయా 16:2; యిర్మీయా 48:46) (యెషయా 16:6; యిర్మీయా 48:26, 29, 35; జెఫన్యా 2:8).

### మోయాబు పై తీర్పు (15:1-9)

మోయాబును గూర్చిన దేవోక్తి
-ఒక రాత్రిలో ఆర్మోయాబు పాడై నశించును
ఒక్క రాత్రిలో కీర్మోయాబు పాడై నశించును
ఏడ్చుటకు మోయాబీయులు గుడికిని మెట్టమీదనున్న దీబోనుకును వెళ్లుచున్నారు
నెబోమీదను మేదెబామీదను మోయాబీయులు ప్రలాపించుచున్నారు

వారందరి తలలమీద బోడితనమున్నది
ప్రతివాని గడ్డము గొరిగింపబడి యున్నది
తమ సంత వీధులలో గోనెపట్ట కట్టుకొందురు
వారి మేడలమీదను వారి విశాలస్థలములలోను
వారందరు ప్రలాపించుదురు కన్నీరు ఒలకపోయుదురు.
హెష్బోనును ఏలాలేయును మొఱ్ఱపెట్టుచున్నవి
యాహసువరకు వారి స్వరము వినబడుచున్నది
మోయాబీయుల యోధులు కేకలువేయుదురు
మోయాబు ప్రాణము అతనిలో వణకుచున్నది.
మోయాబు నిమిత్తము నా హృదయము అరచుచున్నది
దాని ప్రధానులు మూడేండ్ల తరిపి దూడవలె సోయరు వరకు పారిపోవుదురు
లూహీతు ఎక్కుడు త్రోవను ఏడ్చుచు ఎక్కుదురు
నశించితిమేయని యెలుగెత్తి కేకలు వేయుచు హొరొనయీము త్రోవను పోవుదురు.

యెషయా యిలా అంటున్నాడు, "మోయాబు ఒక్క రాత్రిలోనే పాడై నశించును" (1 వచనం). యెషయా ప్రవక్త "తన ప్రవచనాల విధానాన్ని" వెల్లడి చేయడం చూస్తే ఆ భాష వాడిన విధానం ఎలావున్నదంటే భవిష్యత్‌లో జరుగవలసిన సంగతులు తప్పక జరుగుతాయన్న దానికి ఋజువుగా యిప్పుడు (వర్తమానంలో) జరుగుతున్నట్లే ఉన్నది.

2 నుండి 4 వచనాలవరకు ఉన్నదాని సందర్భం ఎలా ఉన్నదంటే ఒక ఫిర్యాదు మరియు విలాపం అన్నట్లున్నది. మోయాబు యొక్క 9 పట్టణాలు ఈ నాల్గు వచనాల్లో ప్రస్తావించబడినది. ఆ ప్రాంతమంతటిలో ఈ బీభత్సం సంభవించునని చూపుచున్నది. ఏడ్పు, ప్రలాపము, గడ్డము గొరిగింపబడుట, గోనెపట్ట కట్టుకొనుట అనునవి ఆ పట్టణాల న్నింటిలో సంభవించబోవు దుఃఖకరమైన పరిస్థితులకు సూచనలుగా ఉన్నవి. ఆ మాట యిలా ఉన్నది, "మోయాబు నిమిత్తము నా హృదయము అరచుచున్నది" (5 వచనం), ఒకవేళ దేవుడు దుష్టత్వాన్ని శిక్షించవలసవచ్చినా ఆయన తన హృదయంలో నొచ్చుకొనుచున్నాడు.

ఏలయనగా నిమ్రీము నీటి తావులు ఎడారులాయెను
అది ఇంకను అడవిగా ఉండును.
గడ్డి యెండిపోయెను, చెట్టు చేమలు వాడబారుచున్నవి
పచ్చనిది ఎక్కడను కనబడదు.
ఒక్కొకడు సంపాదించిన ఆస్తిని తాము కూర్చుకొనిన పదార్థములను
నిరవంజి చెట్లున్న నది అవతలకు వారు మోసికొని పోవుదురు.
రోదనము మోయాబు సరిహద్దులలో వ్యాపించెను
అంగలార్పు ఎగ్లయీమువరకును బెయేరేలీమువరకును వినబడెను.
ఏలయనగా దీమోను జలములు రక్తములాయెను.
మరియు నేను దీమోనుమీదికి ఇంకొకబాధను రప్పించెదను.
మోయాబీయులలోనుండి తప్పించుకొనినవారిమీదికిని
ఆ దేశములో శేషించినవారి మీదికిని సింహమును రప్పించెదను.

మోయాబుకు సంభవించబోవు పూర్తి నాశనాన్ని గురించి 6 నుండి 9 వచనాలవరకు వివరించబడివున్నది. నీటి తావులు ఎడారులగుచున్నవి. చెట్టు చేమలు వాడబారుచున్నవి. దీమోను జలములు రక్తములై పారుచున్నవి. ఆ దేశములో శేషించినవారిని చీల్చివేయుటకు

సింహము రప్పించబడినది. తప్పించుకొనే మార్గమే లేదు. ఈ శిక్షకు వాడబడుచున్న పనిముట్టు అష్షూరీయులు వాస్తవానికి వారికి తెలియకుండానే వారు దేవుని చిత్తాన్ని నెరవేర్చుచున్నారు.

## మోయాబు చేసిన జ్ఞానయుక్తమైన ప్రతిపాదన[2] (16:1–5)

అరణ్యపు తట్టుననున్న సెలనుండి
దేశము నేలువానికి తగిన గొఱ్ఱెపిల్లలను కప్పముగా
సీయోనుకుమార్తె పర్వతమునకు పంపుడి
గూటినుండి చెదరి ఇటు అటు ఎగురు పక్షులవలె
అర్నోను రేవులయొద్ద మోయాబు కుమార్తెలు కనబడుదురు.
ఆలోచన చెప్పుము విమర్శ చేయుము.
చీకటి కమ్మినట్లు మధ్యాహ్నమున నీ నీడ మా మీద ఉండనియ్యుము.
చెదరినవారిని దాచిపెట్టుము
పారిపోయినవారిని పట్టియ్యకుము
నేను వెలివేసినవారిని నీతో నివసింపనిమ్ము
దోచుకొనువారు వారిమీదికి రాకుండునట్లు మోయాబీయులకు ఆశ్రయముగా ఉండుము
బలాత్కారులు ఓడిపోయిరి సంహారము మానిపోయెను.
అణగద్రొక్కువారు దేశములో లేకుండ నశించిరి.
కృపవలన సింహాసనము స్థాపింపబడును
సత్యసంపన్నుడై దానిమీద కూర్చుండి
తీర్పుతీర్చు నొకడు కలడు
దావీదు గుడారములో అతడాసీనుడై న్యాయము
విచారించుచు న్యాయము జరిగించుటకై తీవరించును.

మోయాబు రాయబారులు (ప్రతినిధులు) యూదాలో తలదాల్చుకున్నారు. "గొఱ్ఱె పిల్లలను కప్పముగా" పంపుడి (1 వచనం) అనేది ఆచారపరమైన మోయాబు చెల్లించే కప్పముగా గ్రహించవచ్చు, రాజైన మేషా 100,000 గొఱ్ఱెపిల్లలను నెబాతు కుమారుడైన యరోబాముకు పంపినట్టుగా (2 రాజులు 3:4). ఆ కప్పము చెల్లించడానికి మృత సముద్రానికి దక్షిణ దిక్కునున్న యెడారినుండి మొదలై ఉత్తరంగా ఉన్న యెరూషలేము వరకు వెళ్ళుతారు. "అర్నోను రేవులయొద్ద" (2 వచనం) అనేది మోయాబులోని అతి ప్రాముఖ్యమైన రేవు అయిన అర్నోనుకు సూచనగాయున్నది. ఆ ప్రాంతంలోని నీటి సరఫరాకు ఆ నది ఆధారంగా యున్నది.

తమకు ఆశ్రయం కల్పించమంటూ మోయాబు ప్రతినిధులు యూదా రాజును అర్థించడం 3 మరియు 4 వచనాల్లోయున్నది. ఇక్కడ "సలహా" అనేది సాధారణమైన మాట కాని "నిర్ణయం తీసుకొనుట" అనేది ఎంతో అనుకూలమైన కార్యానికి సూచనగా యున్నది.[3] ఒక "నిర్ణయం చేయుట" అనేది న్యాయవాది తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించుటయైయున్నది. విడుదల చేయ శక్తి సామర్థ్యులుగలవారికి యిదొక అభ్యర్దన లేక వేడుకోవడం. "నీడ పడనిమ్ము," మరియు "చెదరినవారిని దాచిపెట్టుము," వారికి "ఆశ్రయముగానుండము" అనే మాటలన్ని హెబ్రీ పదజాలంగా గ్రహింపదగును, అది మోయాబు ప్రతినిధులు ఆశ్రయం, రక్షణ కోసం చేస్తున్న ప్రయత్నాలకు సూచనగాయున్న పదజాలం అంతా హెబ్రీ భాషకు చెందినది. ఇది మోయాబీయుల రాయబారుల ద్వారా అందవలసిన రక్షణ ఏర్పాటు ఎంత

అత్యవసరమైనదో తెలియజేయుటకు సూచనయైయున్నది.

"దోచుకొనువారు" మరియు "బలాఢ్యులు" (4బి వచనం). ఒకర్నిమించి ఒకరున్నారు, అదొక పర్యాయ పదంగా నిలిచింది, "దోచుకొనువారు" అనే హెబ్రీ పదము పాత నిబంధనలో మాత్రమే కనబడుతుంది, దీని అర్థమేమంటే, "బలవంతాన డబ్బు గుంజేవారు" ఒత్తిడి చేసే వారు "అణచివేసేవారు"[4] అంటే "నిరాదారులు,"[5] దీనులైనవారికున్న హక్కులను "త్రొక్కివేసేవారు" అని అర్థం.

గతంలోవున్న శత్రువులకు (5 వచనం) ఆశ్రయం కల్పించడం అనేది మెస్సీయా యొక్క ప్రవచనం సీయోనునకివ్వబడడం, ఇమ్మానుయేలు రాకతో సంభవింపబోవువాటికున్న సందర్భాన్ని స్పష్టం చేసినట్లుంటుంది (యెషయా 7:14; 9:6, 7). "5వ వచనం కేవలం మెస్సీయాకు సంబంధించినదే" అంటున్నారు Homer Hailey గారు.[6]

"ప్రేమ కనికరములవల్ల సింహాసనము నిరంతరం స్థాపించబడుతుంది" అనేది తన ప్రజలయెడల దేవుని ప్రేమ నిబంధనయైయున్నది. Norman H. Snaith గారు *పాత నిబంధన యొక్క ప్రాముఖ్యమైన మూలార్థాన్ని* యిలా తెలుపుతున్నారు, "మూలములోని అసలైన అర్థంలో, భక్తిగల వ్యక్తి యొక్క సంపూర్ణ భక్తి శ్రద్ధలు మధ్య ఉన్న సాధారణ సంబంధము యొక్క సారాంశమును కనుగొందుము."[7] మరియు "ఇంకా ఈ పదాలను లోతుగా అర్థంచేసుకోగల్గినట్లయితే, 'ప్రేమ, కృప' అనునవి ఒక వైపుగాను, 'నమ్మకత్వం, భక్తిభావాలు, నిలకడ, విశ్వాస్యత' అనునవి మరో దిక్కుగా అల్లంత దూరంలో ఉన్నట్టుగా సూచిస్తుంది."[8] "పాత నిబంధన అంతర్గత భావమేమనగా, అది ఒక అద్భుతమైన దైవ విధానమే ఎందుచేతనంటే నిరంతరం విడువక వెంబడించి దేవుని ప్రేమా విధానం, ఇశ్రాయేలీయులువారి దుష్ట స్వభావాన్ని మెడవంచనితనాన్ని కొనసాగిస్తున్నప్పటికి ఆయన వారిపై తన ప్రేమను కుమ్మరిస్తు వెంటాడుతునేయున్నాడు"[9] అని కూడ ఆయన అన్నాడు.

"నమ్మకత్వం," "న్యాయం," మరియు "నీతి" అనునవి మెస్సీయ యొక్క రాజ్యానికి ఆయువు పట్టులైయున్నవి. ఈ "నమ్మకత్వం" అనే మాటను "సత్యము"[10] అని కూడ చెప్పవచ్చు. "న్యాయము" మరియు "నీతి" అను అంశాలు యెషయా గ్రంథమంతటిలో ప్రాధాన్యంగా నిలకడగా కనుపిస్తాయి (1:17, 21, 27; 9:7). ఈ రెండు గుణలక్షణాలు దేవునిలో ఇమిడియున్నవి. అబ్రాహాము యిలా అన్నాడు, "నీతిమంతుని దుష్టునితో సమముగా ఎంచుట నీకు దూరమవునుగాక?" (ఆదికాండము 18:25). దీనికి ఔను అంటూ వాస్తవమైన జవాబివ్వవచ్చు. న్యాయవంతుడైన దేవునికి ఈ లక్షణాలు ప్రాముఖ్యమైనవి. దేవుని ప్రజలైన శేషజనము అనుభవించగల మెస్సీయా యొక్క విమోచన ధన్యతను మోయాబు కూడ అనుభవించడానికి ఆహ్వానించబడుచున్నది.

## మోయాబు యొక్క గర్వం దానికి కల్గిన ప్రతిఫలము (16:6-12)

మోయాబీయులు బహు గర్వముగలవారని మేము విని యున్నాము
వారి గర్వమును గూర్చియు
వారి అహంకార గర్వక్రోధములను గూర్చియు విని యున్నాము.
వారు వదరుట వ్యర్థము.

కావున మోయాబీయులు మోయాబునుగూర్చి అంగ లార్చుదురు
అందరును అంగలార్చుదురు
మోయాబీయులారా
కేవలము పాడైయున్న కీర్హారెశెతు ద్రాక్షపండ్ల అడలు దొరకక మీరు మూలుగుదురు.
ఏలయనగా హెష్బోను పొలములు సిబ్మా ద్రాక్షా వల్లులు వాడిపోయెను
దాని శ్రేష్ఠమైన ద్రాక్షావల్లులను జనముల అధికారులు అణగద్రొక్కిరి.
అవి యాజరువరకు వ్యాపించెను
అరణ్యములోనికి ప్రాకెను
దాని తీగెలు విశాలముగా వ్యాపించి సముద్రమును దాటెను.
అందువలన యాజరు ఏడ్చినట్టు నేను సిబ్మా ద్రాక్షా వల్లుల నిమిత్తము ఏడ్చెదను
హెష్బోనూ, ఏలాలే, నా కన్నీళ్లచేత నిన్ను తడిపెదను
ఏలయనగా ద్రాక్షతొట్టి త్రొక్కి సంతోషించునట్లు
నీ శత్రువులు నీ వేసవికాల ఫలములమీదను నీ కోత మీదను పడి కేకలువేయుదురు.
ఆనందసంతోషములు ఫలభరితమైన పొలమునుండి మానిపోయెను
ద్రాక్షలతోటలో సంగీతము వినబడదు ఉత్సాహధ్వని వినబడదు
గానుగులలో ద్రాక్షగెలలను త్రొక్కువాడెవడను లేడు
ద్రాక్షలతొట్టి త్రొక్కువాని సంతోషపు కేకలు నేను మాన్పించియున్నాను.
మోయాబు నిమిత్తము నా గుండె కొట్టుకొనుచున్నది
కీర్హరెశు నిమిత్తము నా ఆంత్రములు సితారావలె వాగుచున్నవి.
మోయాబీయులు ఉన్నత స్థలమునకు వచ్చి ఆయాసపడి
ప్రార్థన చేయుటకు తమ గుడిలో ప్రవేశించునప్పుడు వారికేమియు దొరకకపోవును.

5వ వచనములోని నాలుగు మాటలు – “కృప,” “సత్యసంపన్నత,” “తీర్పు,” “నీతిన్యాయములు” అనునవి మోయాబీయులు అనుభవించి ఆనందించిన పదములు, 6వ వచనములో కూడ: “గర్వము,” “అహంకారము,” “క్రోధము,” “వదరుట” అనే పదములు మోయాబీయులు ఏమి కోరుకున్నారో తెలుపుతున్నాయి. యెషయా మానవుని యొక్క గర్వాన్ని గురించి వివరిస్తున్నాడు (చూడు 2:11–22). ఏ దేశమైన ఆధిక్యతను కోరుకుంటే, అది వెంటనే భూమిమీద నుండే తుడిచిపెట్టబడుతుంది (ఒక ఆటంబాంబు ఎంత భీభత్సవంను కల్పిస్తుందో ఆలోచించండి!), ఏదైన “విలువలేని వదరుబోతు” తనము కేవలము “ఓ నిజముకాని ప్రపంచాన్ని”[11] కల్గియున్నట్టు ఉంటుంది; విశ్వాస మార్గం వాస్తవిక మార్గమైయుంటుంది.

7వ వచన ప్రారంభములో మోయాబు యొక్క అతీత గర్వాన్ని వివరించడము జరిగింది అందుకుగాను “కావున” అనే మాట వాడబడింది (7–12 వచనాలు). దీనితో మొదటిది (7, 8 వచనాలు) పరిణామాలను వివరిస్తుంది. ఎందుచేతనంటే అది సీయోనులో తన క్షేమాన్ని మోయాబును కాబట్టి. రెండవది (9, 10 వచనాలు) మరియు, మూడవది (11, 12 వచనాలు) ప్రభువు యొక్క శిక్షను గురించి తెలియజేయుచున్నాయి.[12]

## మోయాబు యొక్క నాశనము నిశ్చయము (16:13, 14)

“మూడు సంవత్సరాల లోపుగానే” మోయాబు యొక్క నాశనము సంభవిస్తుంది:

పూర్వకాలమున యెహోవా మోయాబును గూర్చి సెలవిచ్చిన వాక్యము ఇదే; అయితే యెహోవా ఇప్పుడీలాగున ఆజ్ఞ ఇచ్చుచున్నాడు

–కూలివాని లెక్క ప్రకారము మూడేండ్లలోగా మోయాబీయులయొక్క ప్రభావమును వారి గొప్ప వారి సమూహమును అవమానపరచబడును.
శేషము బహు కొద్దిగా మిగులును అది అతి స్వల్పముగా ఉండును.

"కూలివాడు" (14 వచనం) దినములను జాగ్రత్తగా లెక్కపెడతాడు. ఎందుచేతనంటే తన కూలి డబ్బులు సరిగా వస్తున్నవా? లేదా? చూచుకోవడానికి.

జెఫన్యా కూడ మోయాబు యొక్క సంపూర్ణ నాశనమును గురించి నొక్కి వక్కానిస్తున్నాడు:

> నా జీవముతోడు మోయాబుదేశము సొదొమ పట్టణమువలెను, అమ్మోనుదేశము గొమొఱ్ఱా పట్టణమువలెను అగును. అవి ముండ్లచెట్లకును ఉప్పుగోతులకును స్థానమై నిత్యము పాడుగా ఉండును; నా జనులలో శేషించువారు ఆ దేశములను దోచుకొందురు; నా జనులలో శేషించువారు వాటిని స్వతంత్రించుకొందురు … (జెఫన్యా 2:9).

---

సూచనలు

[1]James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament,* 3d ed. (Princeton: Princeton University Press, 1969), 320-21లో మోయాబు పలక యొక్క తర్జుమా ఉంది. [2]Terry Briley, *Isaiah,* vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 193-94 నుండి ఉప శీర్షిక తీయ్యబడింది. [3]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (London: Oxford, Clarendon Press, 1972), 813. [4]Ibid., 568. [5]Ibid., 942. [6]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 149. [7]Norman H. Snaith, *The Distinctive Ideas of the Old Testament* (New York: Schocken Books, 1964), 95. [8]Ibid., 99. [9]Ibid., 102. [10]Brown, Driver, and Briggs, 54. యెషయా 38:3; 11:5 కూడ చూడు.

[11]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 153. [12]Ibid.

---

## వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ మోయాబు రోధన ❖❖❖
### (15; 16)

దేవుని కుమారుడైన యేసును గురించిన ఒక నిగూఢ సత్యము ఏమనగా ఆయన ఏడ్చెను. ఆయన ఈ లోకములో రక్త మాంసములతో ఉండగా సమస్తమును చేసినవాడు.

దేవుడు ఏడ్చినాడు అను మాట మన తలంపులను, గమనాన్ని ఎంతో కదిలిస్తుంది. ఆయన లాజరు సమాధి దగ్గర నిలుచుండి అతని మరణము ఎంతో దుఃఖసాగరములో ముంచిందో గమనిస్తు ఎంతో హృదయ వేదనతో ఏడ్చినాడు (యోహాను 11:35). ఆయన మరణమునకు ముందు యెరూషలేమును చివరిగా సందర్శించినప్పుడు – ఆ గొప్ప పట్టణాన్ని, మతాలకు కేంద్రమైన పట్టణమును చూచి – ఆ పట్టణము తనను తిరస్కరిస్తుందని సిలువకు ముందున్న సంగతిని ఆరోపిస్తూ, ఎంతో రోధించాడు (లూకా 19:41). ఆయన

గెత్సేమనే వనములో సిలువకు ముందు ప్రార్థన విజ్ఞాపన సమయములో ఎంతో రోధించాడు. ఆయన ఎంతో కన్నీరు కార్చాడు (హెబ్రీయులకు 5:7). ఆయన తన స్నేహితుల కొరకు దుఃఖించాడు, నశించేవారి కొరకు దుఃఖించాడు, తనకైతాను దుఃఖించాడు, యిక్కడ మనము గ్రహించలవసిన విషయమేమనగా దేవుని కుమారుడైన యేసు మానవాళి బాధలను చూడలేక ఎంతగానో రోదించాడు అనునదియే.

ఎలావున్నా వివరించవలసినది యింకా ఎంతో ఉన్నది. మోయాబు పై తీర్పును గురించిన దేవోక్తి, దేవుడు రోదించాడు అన్న సంగతిని స్పష్టము చేస్తుంది. యెషయా తన ప్రవచనములో యిలా అంటున్నాడు, "మోయాబు నిమిత్తము నా హృదయము అరచుచున్నది" (15:5ఎ), ఎవడైన సరే దేవుడు కూడ ప్రత్యేకముగా మోయాబును గురించి దుఃఖించుటకుగల కారణమేమి? అసలు వారిని గురించి మనకేమైన తెలుసా? వారు దేవుని ఎలాగు దుఃఖ పెట్టారో మనకు తెలుసా? ఆ కాలమంతటిలో దేవుని ప్రజలైన వారి పట్ల శత్రువులుగా వ్యవహరించినవారు మోయాబీయులే. వారు ఎంతో కౄరమైనవారు నీతి, నిజాయితి లేనివారు, మరియు పసిపిల్లలను దేవునికి బలియియ్యడములో ముందంజ వేసినవారు. పట్టణాలకు పట్టణాలనే నాశనము చేసినవారు. కాబట్టి మోయాబు నాశనమైంది అని తెలుసుకొనినవారు ఎంతో సంతోషించారు. కాని దేవుడు మాత్రము సంతోషించలేదు. దుర్మార్గుడు నశంచుట ఆయనకిష్టములేదు (యెహెజ్కేలు 18:23, 32; 33:11). అందరు రక్షించబడవలెనని కోరుచున్నాడు సత్యమును గురించిన జ్ఞానము వారు కల్గియుండాలని కోరుచున్నాడు (2 పేతురు 3:9బి).

*ఆయన మోయాబీయుల పాపము నిమిత్తమై ఎంతగానో విలపించాడు.* దేవుని యొక్క హృదయము దుష్టత్వమువైపు పరుగెత్తుచున్నవారిని చూచి ఎంతగానో విలపించింది. పాపము వారిని ఎంతగా పతనము చేస్తుందో వారిని చూడలేక ఎంతో రోధించాడు. మొదటినుండి కూడ దేవుడు మరియు పాపములో హోరాహోరిగా పోరాడుతూనే ఉన్నాడు; ఏ వ్యక్తి అయినా, ఏ దేశమైన పాపానికి లొంగిపోతుంటే దాని చూడ లేక దేవుడు దుఃఖిస్తున్నాడు.

దుష్టత్వము ద్వారా మ్రింగివేయబడుతున్న మన ప్రియులను చూచి మనమెంతగా రోదించాలో గమనించారా? యితరులు భయంకరమైన దుస్థితికి దిగజారిపోతుంటే అది చూచి, దుఃఖించే హృదయాలు మనకున్నాయా?

*దీనికితోడు, దేవుడు ఎంతో బాధతో ప్రలాపించుచున్నాడు.* తనను నమ్మని వారిని గురించి ఆయన ఆలోచిస్తుంటే అది ఆయన హృదయాన్ని బద్దలుచేస్తుంది. అందుకై లాజరు సమాధి దగ్గర ఎంతో విలపించాడు. కొన్ని క్షణాల్లో సమాధినుండి లాజరు బయటికి నడిచివెళ్తాడని ఆయనకు బాగా తెలుసు, మరియ మార్తల హృదయాలలోని భాద వేదనను గమనించాడు. అందులకే ఆయన చెక్కిళ్ళమీదుగా జలజల కన్నీరు రాల్చింది.

*మోయాబు యొక్క శిక్షణ గురించి దేవుడు ఎంతగానో విలపించాడు.* త్వరలోనే, మోయాబు నాశనముకాబోతుంది. మోయాబు యొక్క దక్షణాన్నుండి, ఉత్తరాన్నుండి నాశనము వచ్చి మోయాబును తుడిచిపెట్టబోతుంది. ఆ దేశము నిర్మానుష్యంగా ఎడారిగా మారిపోతుంది. ప్రజలందరు నాశనము చేయబడతారు, దేశమంతా భీడుభూమిగా మారిపోతుంది.

ఈ నాశనాన్ని చూచి దేవుడు ఎప్పటికి సంతోషించలేదు; అందుకు మోయాబు గురించి ఎంతగానో రోధించాడు. ఎవరైతే తన మీద తిరుగుబాటుచేస్తారో వారిగురించి

మరచిపోయేవాడు కాడు. అంతేకాక ఆయన దుఃఖముతో ముగించు విషయాన్ని మన మనస్సులు సైతము అర్థము చేసుకొనలేవు.

ఈ అధ్యాయాలలో ఉన్న ప్రవచనము ఎంతో ప్రాముఖ్యమైన వాక్యముగా కనిపిస్తుంది: "మోయాబు నిమిత్తము నా హృదయము అరచుచున్నది" (5ఎ వచనం). పాపభూయిష్టమైన దుష్ట దేశముపై వచ్చిన శిక్షను చూచి పరలోకం ఎంతో పరవశించిపోతుందన్నట్టుగా ఈ ప్రవచనం ఉందంటే మనం ఊహించియుండవచ్చు. కాని దానికి విరుద్ధంగా మోయాబు నిమిత్తమై దేవుడు ఎంతగానో దుఃఖించుచున్నాడు అని మాత్రమే అది వివరించుచున్నది. ఆయన సర్వమానవాళికి సృష్టికర్తయైయున్నాడు అంతేగాక ఆయన తన సృష్టిని ఎంతో లోతైన ప్రేమతో ప్రేమించుచున్నాడు, ఎంతో త్యాగమయ దృష్టితో ప్రేమిస్తున్నాడు. ఎవరైనా మరణిస్తే చూడడం ఆయనకిష్టంలేదు. శిక్షించడం కూడ ఆయనకిష్టమైనది కాదు, తీర్పు తీర్చడం అంటే ఆయనకు ఎలాంటి సంతోషమైన విషయం కానేకాదు సుమా.

యిర్మీయా యిలా అన్నాడు, "రాహేలు తన పిల్లలనుగూర్చి యేడ్చుచున్నది; ఆమె పిల్లలు లేకపోయినందున ఆమె వారిని గూర్చి ఓదార్పు పొందనొల్లకున్నది" (యిర్మీయా 31:15బి). ఈ ప్రవచనాన్ని ఆధారం చేసుకొని మనం యిలా అనవచ్చుగ, "దేవుడు మోయాబు గురించి రోధిస్తున్నాడు; ఆయన నెమ్మదిగా ఉండలేకున్నాడు, ఎందుకనగా మోయాబు యిక ఉండబోదు." యింకా మనం యిలా చెప్పవచ్చు, "తన సృష్టిలోనివారు ఎవరైతే తనను నమ్మకుండ నిత్యంగా చీకటిలోకి జారిపోయి ఎలాంటి నిరీక్షణ లేకుండ జీవించేవారిని చూచి దేవుడెంతగానో విలపిస్తున్నాడు. ఆయన ఓదార్పునొల్లకయున్నాడు. ఎందుచేతనంటే, ఎంతో విలువైన ఆత్మలు నిత్యనాశనంలోనికి నిత్యంగా జారిపోతున్నాయి కాబట్టి."

## ❖❖❖ రావలసియున్న ఆశీర్వాదాల గురించి ❖❖❖
## (16:1-14)

16:5 ప్రకారం అది "జరిగియుండచ్చు" అనిపిస్తుంది. మోయాబును గురించిన విషయం స్పష్టం చేయబడింది. మోయాబు ఒక పనికిమాలిన దేశం, బహుశ దేవునినుండి ఆశీర్వదించబడి ఆనందించి యుండవచ్చు. ఒకవేళ వారు అవిధేయులుగా ఉండియుండ నట్టయితే వారు దేవుని ఆశీర్వాదాలు పొందియుండేవారు, వారి జీవితాలు గర్వపు లక్షణాలతో, తిరుగుబాటు స్వభావం మరియు కోపము, వ్యర్థపు అతిశయాలు ఉండడంవల్ల వారు తీర్పుకు గురగుచున్నారు.

మోయాబు పరిస్థితిని ఆలోచించండి సుమా.

*వారు దేవుని ప్రేమ కరుణాకటాక్షములను తెలిసికొనవలసియుండాల్సింది.* మోయాబు తనకున్న నిబంధన ప్రేమను ఎరిగియుండాల్సింది. ఎవరైతే తనను నమ్ముకుంటారో వారికి చుట్టూ ఆయన కృపా కనికరములు ఆవరించియుంటాయి. ఆయన తన ప్రేమను అన్యదేశాలతో పంచుకొనవలసివస్తుంది. మోయాబు గనుక ఆయనకు విధేయత చూపిస్తున్నట్టయితే వారు దేవుని ప్రేమ కరుణను అనుదినము చూరగొనియుండేవారే. ఔను, అలా జరిగి యుండాల్సివున్నదిగాని, జరుగలేదు.

*ఆయన నమ్మకత్వమును వారు గ్రహించవలసియున్నది.* ఆయన వాగ్దానములను వారు అనుభవించాల్సివుంది, వారు దేవునితో నడచినప్పుడు ఆయన నిబంధనలు తప్పక

నెరవేరతాయి అని వారు తెలుసుకొనవలసియున్నది. దేవుని నమ్మకత్వం, విశ్వాస్యత అనే గొడుగు క్రింద ఎంతో ఆనందభరితులై జీవించాల్సియుండవలసియుండేది. అది జరగాల్సింది గాని అలా జరుగలేదు.

*ఆయన న్యాయాన్ని వారు తెలుసుకొనవలసియుండేది.* దేవుడు న్యాయవంతుడు గనుక వారు ఆయన క్షమాగుణం ద్వారా భద్రపరచబడి ఎలాంటి దిగులు చింతలు లేకుండ జీవించవలసియుండేది. పాపం ఎక్కడ కనబడితే అక్కడ దేవుడు దాన్ని శిక్షిస్తాడు. ఆయన ఎప్పుడు నీతి న్యాయములుగలవాడు పాపాన్ని నిరాక్షేపంగా శిక్షిస్తాడు. ప్రజలందరిని సమానంగా చూస్తాడు, ఎలాంటి తేడా లేకుండ చూస్తాడు. నీతి న్యాయాలు ఆయన గుణ లక్షణాలు; మోయాబు దేవునిలో దాగియున్నట్టయితే ప్రజలు ఆయన న్యాయముతో ఎంతో ఆదరణతో జీవించియుండేవారు. అది జరుగవలసియున్నది, గాని జరుగలేదు.

*ఆయన యొక్క నీతిని వారు తెలిసికొనియుండలసింది.* నీతి అనేది దేవుని లక్షణానికి ఒక పునాది. ఆయన పరిశుద్ధుడు పాపములేనివాడు. ఆయన గుణాలతో దురాత్మల శక్తులు పోటీ పడుతున్నవి. మోయాబీయులు వారి దుష్టత్వంవలన ఆయన కోపాన్ని రుచిచూడవలసివచ్చింది. ఆయన నాశన తీర్పును వారు ఎదుర్కోవలసివచ్చింది. వారు పరలోక దేవునికి విధేయులై దీనత్వంతో ఆయనతో నడచినట్టయితే, సత్యముతో నడచినట్టయితే ఆ ప్రవర్తన వారికి రక్షణా ధారమైనదిగాయుండెడిది, అది వారి నాశనమునకు కారణమయ్యేదికాదు, కాని అలా జరుగలేదు, అలా జరుగవలసియున్నది, కాని జరుగలేదు.

ఈ పైనుదహరించబడిన విషయాలన్ని దృష్టీకరిస్తే ప్రజలు యిలా అడగవలసివుంటుంది, "ఇది ఏమిటి? ఇది నా విషయంలో ఏమైయున్నది? ఇది యిలావుంటే బాగుండేదా, యిది నన్నుబట్టి, యిదే నా జీవిత పరమార్థం లేదా నేనిలా చెప్పగల్గుచున్నానా, 'నా జీవితం దేవునితో జీవించుచున్నదా'?" ఒక వ్యక్తి సముద్ర తీరాన చూచి నిలిచి దేవుని చిత్తాన్ని జరిగించడానికి నాకుగనుక అవకాశాలుంటే ఎంత బాగుండేది, "అయ్యో అన్ని అవకాశాలను నేను చేజార్చుకున్నాను, ఇక నేను నిత్యత్వాన్ని ఎదుర్కోవలసివస్తే నేను చెప్పగలిగేదల్లా 'అయ్యో నాకు అలా అయితే బాగుండేది కదా అంటూ వాపోవడమే మిగులుతుంది.' "

నీ జీవితంలో గనుక విజయవంతమైన తుది ఘడియలు రావాలనుకుంటే, ప్రభువుకు విధేయత చూపించడమే, అదే రక్షణార్థమైనది. పేతురు కూడ యేసునందు విశ్వాసముంచినవారితో యిలా చెప్పినాడు, వారివారి పాపాల విషయమై యేసు క్రీస్తు నామంలో పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మంపొందాలని (అపొస్తలుల కార్యములు 2:38). అలా చేసినవారు పాపక్షమాపణపొంది పరిశుద్ధాత్మ వరాన్ని పొందినారు (అపొస్తలుల కార్యములు 2:41-47). నీవు కూడ సువార్తకు విధేయత చూపినట్టయితే, క్రీస్తుతో నీ జీవితాంతం నడువగలవు. నీ జీవితాంతం వరకు జీవించి హల్లెలూయా అని చెప్పగలవు సుమా!